మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం - 12 - ఫిబ్రవరి - 2026 : పేజీలు 8

## మాజీ ముఖ్యమంత్రిని వివాహ వేడుకలకు ఆహ్వానించిన పొగాకు రామచంద్ర



**అనంతపురం ఫిబ్రవరి 11 మనం న్యూస్** : వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, తన కూతురు వివాహ వేడుకలకు వైఎస్ఆర్సిపి వాల్మీకి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామ చంద్ర ఆహ్వానించారు. బుధవా రం తాడేపల్లి కేంద్రపార్టీ కార్యా లయంలో, జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల23న ఉదయం 11-30 గంటలకు పెనుకొండ పట్టణం లోని శ్రీకృష్ణదేవరాయల వై జంక్షన్సమీపంలో,ఎన్ కన్వెన్షన్ లో నిర్వ హించే. తన కూతురి వివాహరిసెప్షన్కుహాజ రవ్వా లని, నూతన వధూవరు లను ఆశీర్వదించాలని శుభలేఖను అందజేశారు. తప్ప కుండా వస్తానని జగన్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. పొగాకు రామచంద్ర తోపాటు జిల్లా అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్, పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ సూపర్.. వికసిత్ భారత్ పునాదులు బలపడుతున్నాయి

పార్లమెంట్‌లో ప్రసంగించిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం. ఫిబ్రవరి 11 మనంన్యూస్ ప్రతినిధి** : పార్లమెంట్‌లో తొమ్మిదోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎంతో బాగుందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారా యణ కొనియాడుతూ కేంద్ర ఆర్థికశాఖ మంత్రిని అభినందించారు. బుధవారం పార్లమెంట్‌లో జరిగిన బడ్జెట్ సమావేశంలో

మిగతా 2లో

# గవిమఠంలో అవినీతి అనకొండ



**అనంతపురం జిల్లా ఉరవకొండ మండల కేంద్రంలోని గవిమఠం సంస్థానంలో విధులు నిర్వహిస్తున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగి అక్రమాలు తార స్థాయికి చేరాయి అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గవి మఠం ఎదురుగా ఉన్న స్థలంలో పేదలు ఏర్పాటు చేస్తున్న చిన్న సన్న దుకాణాల యజమానులందరూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగికి కప్పం చెల్లిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. రసీదు లేకుండా వసూలు చేస్తున్న సొమ్ము మొత్తం ఆ ఉద్యోగి జేబులోకే పోతుందనే విమర్శలు కూడా ఉన్నాయి.**



**అనంతపురం ఫిబ్రవరి 11 మనంన్యూస్** : ఈ విధంగా వచ్చిన ఆదాయంలో ఎక్కువ శాతం ఆ ఉద్యోగి మింగేస్తూ, ఉన్నతాధికారులు వచ్చినప్పుడు ప్రోటోకాల్, గౌరవ మర్యాదలు ఏర్పాటు చేస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొంది వారి అండదండలతో గవిమఠం ఆదాయాన్ని స్వాహా చేస్తున్నాడని ప్రచారంఉంది.హిందూ దేవాలయ ధర్మాదాయ శాఖలో అటెండర్ గా ప్రస్థానాన్ని ప్రారం భించిన ఉద్యోగి అధికారులకు పట్టుబడే స్థాయికి ఎదిగి కోట్లకు పడగలెత్తి నట్లు కూడా ప్రచారం ఉంది. ఎంత పెద్ద అధికారి అయిన ఈ

మిగతా 2లో

- దేవాదాయ శాఖ ఉద్యోగి ఆధీనంలో సంస్థానం స్థలాలు
- ఎంత పెద్ద అధికారైనా అతని మాట వినాల్సిందే అని స్థానికంగా ప్రచారం
- అటెండర్ నుంచి ఏసీబీకి పట్టుబడి కోట్లకు పడగలెత్తే స్థాయికి అక్రమాలు

# ఏకో ఉపాధ్యాయుడు... ఎగనాం పెట్టాడు..!

- బడి తలుపు తెరిచి.. హాజరు వేసి... విధులకు డుమ్మా కొట్టాడు..
- సీసీ కొత్తకోట ఏకో ఉపాధ్యాయుడు వైనమిది...
- మూడు బావులలో..బడి తలుపులు తెరుచుకోలేదు
- మండలంలోని 26 ఏకో ఉపాధ్యాయ పాఠశాలలు పరిస్థితి ఇంతేనా..
- ఆ శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏదీ...?



**'ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 11, మనం న్యూస్** : ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నాయి. పేద విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేసేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయుల నియామకం చేసి ప్రైవేటుకు దీటుగా బోధన చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో వీటికి భిన్నంగా ఉపాధ్యాయుల పనితీరు



కనిపిస్తుంది. అలా బడి తలుపులు తెరిచి దినచర్య పుస్తకములో విద్యార్థులు హాజరుతో పాటు ఏకోపాధ్యాయుడు హాజరు పట్టికలో సంతకం చేసి విద్యార్థులను వదిలేసి తన సొంత పనులపై వెళ్లారు. విషయానికొస్తే... శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండలం సిసి కొత్తకోట ప్రాథమిక పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతి ఐదు మంది, రెండవ తరగతి ఇద్దరూ, మూడో తరగతి ముగ్గురు, ఐదో తరగతి ఒకరు చొప్పున విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా విధులు నిర్వహించడానికి ఉపాధ్యాయుడును నియామకం చేశారు. రోజు వారిగానే బుధవారం పాఠశాల విధులకు వెళ్లారు.వెళ్లినఅనంతరం హాజరు వేసి ధర్మవరం వెళుతున్నట్లు విద్యార్థులతో చెప్పి వెళ్లారని విద్యార్థులు వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఎవరైనా నేను లేని సమయంలో అల్లరి చేస్తే వారి పేర్లు రాసి పెట్టండి... అని విద్యార్థులకు

మిగతా 2లో

## నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి



- వైసీపీకి ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత
- ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**అనంతపురం, ఫిబ్రవరి 11 మనం న్యూస్** : వైసీపీ నాయకులకు నిజాయతీ ఉంటే సమస్యలపై అసెంబ్లీకి వచ్చి చర్చించాలని రాష్ట్రాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. బుధవారం నుంచి ప్రారంభమైన అసెంబ్లీసమావేశాల్లోఆమె సహ సర సభ్యులతో కలసి పాల్గొన్నారు. ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం

మిగతా 2లో



## గవిమఠంలో అవినీతి అనకొండ

ఉద్యోగి చెప్పినట్టు తల ఊపాల్సిందే అని ఉరవకొండలో సర్వత్ర చర్చ జరుగుతుంది. ఉరవకొండలో ఈ ఉద్యోగి అక్రమాలు తెలియని వారంటూ ఉండరు అని పలువురు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా చలువ పందిళ్ల ఏర్పాటులో సైతం ఏకపక్షంగా పనులు కట్టబెట్టాడు అనే విమర్శలు ఉన్నాయి. ఆ ఉద్యోగికి ముడుపులు అందించి కొంతమంది గవిమఠం స్థలంలో ఇల్లు నిర్మించుకోవడం ఉద్యోగి అక్రమాలకు అద్దం పడుతోంది. ఎవరా ఉద్యోగి ? ఏమిటాఅక్రమాలు ?అనేవిమరొక కథనంలో పూర్తిగా పాఠకులకు వివరిస్తాం.

## నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

తర్వాతా ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో సహచర సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అంతకముందు అసెంబ్లీ లాబీలో మంత్రి నారా లోకేష్ తో మహిళాఎమ్మెల్యేలుకలిసి పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. అసెంబ్లీలో ఎలా వ్యవహరించాలన్న దానిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేశారన్నారు. వైసీపీ నాయకులు అసెంబ్లీకి ఇలా వచ్చి అలా వెళ్లిపోవడం సరైంది కాదన్నారు. తిరుమల లడ్డూ సహా ఏ అంశమైనా సరే వారిలో నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలన్నారు. ప్రజా సమస్యలపై చర్చించే అంశంలో ఈ ప్రభుత్వం ఎప్పటికీ ముందుంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు..

## సీసీ రోడ్డును ప్రారంభించి ప్రజలకు అంకితం చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు





**కళ్యాణదుర్గం ఫిబ్రవరి 11 మనంన్యూస్ :** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో నేడు నూతనంగా 31.20 లక్షల రూపాయలతో నిర్మించిన ఎనుములదొడ్డి రోడ్డు నుంచి వన్నూరుస్వామి గుడి వరకు నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి ప్రజలకు అంకితం చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు టీడీపీ నాయకులు..సీసీ రోడ్డు ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్ ని టీడీపీ నాయకులకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ మోరెపల్లి గ్రామంలో చాట్లమ్మ విగ్రహ ప్రతిష్ట, కొత్తూరు గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభించడం కోసం అసెంబ్లీ సమావేశం నుంచి అనుమతి తీసుకుని వచ్చామని తెలిపారు..రాబోవు రోజులలో ప్రతి గ్రామంలోనూ సీసీ రహదారులు, గ్రామాలకు తారు రోడ్లు నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని ఎమ్మెల్యే అమిలినేని తెలిపారు..

# ఏకో ఉపాధ్యాయుడు...ఎగనాం పెట్టాడు...!



ఉపాధ్యాయుడు ఆదేశించినట్లు విద్యార్థులు చెప్పారు.

ఏకో ఉపాధ్యాయుడు సెలవు పెడితే... ఎంఈఓకు సమాచారం ఇవ్వాలి...ఏకో ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయుడు సెలవు పెట్టాలంటే తప్పకుండా ముందు రోజే మండల విద్యాశాఖధికారికి కబురు పెట్టాలి. ఆయన ఆదేశం అనంతరం సెలవు పై వెళ్ళాలి. ఏకోపాధ్యాయుడు సెలవు పై వెళ్ళినప్పుడు ఆయన స్థానములో బడి మూత వేయకుండా అదనంగా సి ఆర్ ఎం టి లేక పక్కన ఉన్న ఉపాధ్యాయులను ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీంతో విద్యార్థులకు విద్యాబోధన తో పాటు మధ్యాహ్న భోజనం ఆటంకం లేకుండా సాఫీగా కొనసాగుతుంది.

ఏకంగా బడి తలుపులే మూసేశారు..!ధర్మవరం మండలం సిసి కొత్తకోట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు విధులుకు హాజరై డుమ్మా కొట్టాడు. ఇదే మండలం మూడు బావుల గ్రామములోనే ప్రాథమిక పాఠశాలలో ముగ్గరు విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ఆ ముగ్గరు విద్యార్థులకు విద్యాబోధన చేయడానికి ఉపాధ్యాయినీరాలను నియామకం చేశారు. ఆ ఉపాధ్యాయురాలు 20 రోజులు సెలవు పై వెళ్లారు. ఇక ఆ పాఠశాల తలుపులు తెలుసుకోవడం లేదు. ఎంఈఓ, సిఆర్ఎంటి లేక పక్క పాఠశాల నుంచి ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలి. కానీ విద్యార్థులకు బోధన ప్రశ్నార్థకంగా మారింది. ఈ శాఖ పనితీరు ఇలా ఉంది అనడానికి ఇవే నిదర్శనం. ఇద్దరు ఎంఈఓలు మండలానికి ఉన్నప్పటికీ పర్యవేక్షణ



కొరవడింది. పాలకులు ఇలాంటి వాటిపై దృష్టి కేంద్రీకరించి పేద పిల్లలకు పేద విద్యార్థులకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు కోరుతున్నారు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణయ్య ను మనం ప్రతినిధి వివరణ కోరగా.. ఏకో ఉపాధ్యాయుడు ఉన్నచోట తప్పనిసరిగాఎంఈఓలకుసమాచారం అందించాలి. ఎంఈఓ లతో విచారించి.. తప్పకుండా విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటాము.

# కేంద్ర బడ్జెట్ సూపర్.. వికసిత్ భారత్ పునాదులు బలపడుతున్నాయి

అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజా సంక్షేమం, ప్రజా వ్యయాల మధ్య సమతుల్యతతో వికసిత్ భారత్ పునాదులు బలపడుతున్నాయని పేర్కొన్నారు. 5.57 శాతం వ్యయ పెరుగుదల, సమగ్ర వృద్ధి, దీర్ఘకాలిక అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. అనంతపురం జిల్లాలో తీవ్ర వాతావరణ సవాళ్లు ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ ఫ్రూట్ బౌల్ పేరుగాంచిన ఈ ప్రాంతంలో వ్యవసాయం జీవన కేంద్ర బిందువన్నారు. నీటి పునరుద్ధరణలో ప్రజల కృషిని ప్రధాని గుర్తించినందుకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. 7,000 మొక్కలు నాటడం, భూగర్భ జలాలు, పచ్చదనాన్ని పెంచిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీన్ని ప్రజా ఉద్యమంగా అభివర్ణించారని ఎంపీ గుర్తు చేశారు. స్థిర వ్యవసాయం, ప్రధాన మంత్రి ధన్-ధాన్య యోజన,బడ్జెట్‌లో స్థిరమైన వ్యవసాయ దృష్టి, అనంతపురం అవసరాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. తక్కువ ఉత్పాదకతలో దేశంలోని వంద జిల్లాల్లో అనంతపురాన్ని చేర్చడం పట్ల అంబికా లక్ష్మీనారాయణ హర్షం వ్యక్తం చేసారు. ఇది పంట ఉత్పాదకతను పెంచి, కోత తర్వాత నష్టాలను తగ్గించి, వైవిధ్యీకరణ సాధిస్తుందన్నారు. భారత్-విస్టార్ ఏఐ వేదిక రైతులకు వాతావరణ ప్రమాదాలు, ఉత్తమ పద్ధతులపై తక్షణ మార్గదర్శకత్వాన్ని అందిస్తుందన్నారు. వ్యవసాయం మార్కెట్లతో అనుసంధానం ఎంతో అవసరమన్నారు. వాణిజ్య ఒప్పందాలు, ఎగుమతి సామర్థ్యంలో యూనియన్‌తో వాణిజ్య ఒప్పందాలను ఆయన ప్రశంసించారు. పండ్లు, కూరగాయలు, మసాలాలు, సముద్ర ఉత్పత్తులు, ప్రాసెస్ ఆహారాలకు మెరుగైన మార్కెట్లు లభిస్తాయని పేర్కొన్నారు. అనంతపురం ఉద్యాన పంటలు ఎగుమతి కేంద్రంగా ఎదగగలదన్నారు.. ఆహార ప్రాసెసింగ్ మౌలిక సదుపాయాలకు మద్దతు, పాడయ్యే ఉత్పత్తుల రవాణాకు ఉద్యానవన ఎయిర్‌స్ట్రిప్ తక్షణ కార్యాచరణను కోరారు. ఉపాధి, టెక్స్టైల్ పార్కులు,ఆర్థికావృద్ధి ఉపాధిగా మారాలన్నారు.. రాయదుర్గం, పామిడిలో వస్త్ర పరిశ్రమ వారసత్వం ఉందన్నారు. పరిశ్రమల పతనం ఉపాధి నష్టాలు, వలసలకు దారితీసిందని,గుంతకల్లులో ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ మూతపడిందన్నారు.. కేంద్రం ప్రభుత్వం మెగా టెక్స్టైల్ పార్కుల అభివృద్ధిపై దృష్టి సారించడం సమయోచితమని పేర్కొన్నారు. కావున గుంతకల్ స్పిన్నింగ్ మిల్ స్థలంలో టెక్స్టైల్ పార్క్ ను ఏర్పాటు చేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. సాంస్కృతిక వారసత్వం, పర్యాటకం,అభివృద్ధి సాంస్కృతిక పరిరక్షణతో సమానంగా సాగాలన్నారు. 15 పురావస్తు ప్రదేశాల అభివృద్ధిని స్వాగతించి వాటిలో గుత్తి కోటను చేర్చాలని కోరారు. దీనిని చారిత్రక, పర్యాటక సామర్థ్యంతో ప్రధాన కేంద్రంగా మార్చవచ్చని అన్నారు.

ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్ అవకాశాలు... ఎలక్ట్రానిక్స్ భాగాల తయారీ కేటాయింపుల పెంపును స్వావలంబన దిశగా ఆయన అభినందించారు. శ్రీ సిటీ, హిందూపూర్, కొప్పర్తిలో అవకాశాలు,దిగుమతి ఆధారం తగ్గి ఉపాధి ఏర్పడుతుందన్నారు. తయారీ బలోపేతానికి లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించి, మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్క్ అబ వేగవంతం చేయాలని ఎంపీ కోరారు. గత వైసిపి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అనుమతులు లేకుండా, కేంద్రాన్ని సంప్రదించకుండా, ఉభయ సభల్లో చర్చించకుండా నిర్వీర్యం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టును పట్టించు కోలేదన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాజెక్టులపై అత్యంత శ్రద్ధ చూపుతున్నారన్నారు. హంద్రీ నీవా ప్రాజెక్టు విషయంలో 100 రోజుల్లో రు.1600 కోట్లు ఖర్చు చేసి లైనింగ్, వెడల్పు పనులు పూర్తి చేసి నీటిని విడుదల చేశారన్నారు. అనంతపురం, కర్నూలు, చిత్తూరు, కడప జిల్లాల్లో 745 కి.మీ. ప్రయాణం చేసే ప్రాణదాయకమైన హంద్రీనీవా ప్రాజెక్టు లకు ఇచ్చిన 40 టీఎంసీ ల నీటి సరఫరాను 60 టీఎంసీ లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి యైన పోలవరం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేస్తున్నారన్నారు. అనంతపురంలో మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్క్ అభివృద్ధి చేయాలి.. అనంతపురంలో తయారీ రంగాన్ని బలోపేతం చేయడానికిలాజిస్టిక్స్ ఖర్చుల తగ్గింపు కీలకమన్నారు. అందుకే అనంతపురంలో మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్క్ అభివృద్ధిని వేగవంతం చేయాలని తాను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. ఇది పోటీ సామర్థ్యాన్ని పెంచి, పెట్టుబడులను ఆకర్షిస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్ కు సంపూర్ణ మద్దతు...కేంద్ర బడ్జెట్‌కు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అనంతపురం వికసిత్ భారత్ ప్రయాణంలో కీలక పాత్ర పోషిస్తుందన్న విశ్వాసాన్ని ఎంపీ వ్యక్తం చేశారు.

# పెనుకొండ పోలీసు సబ్‌డివిజన్ పరిధిలో 36 కేసుల్లో నిందితులుగా ఉన్న 9 మంది అరెస్ట్



**పెనుకొండ ఫిబ్రవరి 11 మనం న్యూస్** : పెనుకొండ పోలీసు సబ్‌డివిజన్ పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన మొత్తం 36 చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్న 9 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి మొత్తం 40 తులాల బంగారం మరియు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. పెనుకొండ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిఎస్పీ నర్సింగప్ప, సిఐలు రాఘవన్, శేఖర్, రాజ్ కుమార్‌లతో కలిసి ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు.

### 40 తులాల బంగారం, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

మోస్ట్ వాంటెడ్ నిందితుడు అరెస్ట్ :గోరంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేసుల్లో నిందితుడిగా ఉన్న మోస్ట్ వాంటెడ్ నిందితుడు నూర్ ముజామిల్‌ను అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి 13 తులాల బంగారం మరియు రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

కర్ణాటకకు చెందిన అరుణ్ కుమార్ ముఠా అరెస్ట్:మడకశిర మార్కెట్, పెనుకొండ మార్కెట్, మడకశిర రూరల్ ప్రాంతాల్లో నమోదైన 25 కేసులకు సంబంధించి కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా పావగడ ప్రాంతానికి చెందిన అరుణ్ కుమార్ ముఠా సభ్యులు 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా సభ్యులు చైన్ స్నాచింగ్ మరియు రాత్రి వేళల్లో ఇళ్లలో చోరీలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

వీరు క్రింది పోలీస్ స్టేషన్ పరిధుల్లో నేరాలకు పాల్పడ్డట్లు వెల్లడించారు: ఆగలి 3 కేసులు,గుడిబండ 4 కేసులు, కియా 1 కేసు,మడకశిర రూరల్ 13 నుండి 14 కేసులు,రొద్దం, పెనుకొండ, సోమందేపల్లి, పరిగి లో 10 కేసులుఅరుణ్ కుమార్ ముఠా సభ్యుల వద్ద నుంచి 27 తులాల బంగారాన్ని రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ ముఠాలో మరోక నిందితుడిని అరెస్టు చేయాల్సి ఉందని ఎస్పీ వెల్లడించారు. ఈ నిందితులను అరెస్టు చేయడంలో మూడు ప్రత్యేక పోలీసు బృందాలు సమన్వయంతో పనిచేశాయని ఎస్పీ అభినందించారు.



# బలపం పట్టిన చేతులు...బ్యాట్ పట్టి పథకం సాధించారు



■ ధర్మవరంలో ఉపాధ్యాయులు సంబరాలు ■ పలువురు నేతలు అభినందనలు

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 11 మనం న్యూస్ :** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడానికి ఉపాధ్యాయులుబలపంపట్టిఅక్షరాలు దిద్దిన చేతులతో... బ్యాటరీ పట్టి పథకం సాధించారు. పట్టుదల కృషి ఉంటే సాధించడం సాధ్యమని ధర్మవరం ఉపాధ్యాయులు క్రీడల్లో నిరూపించారని మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. బుధవారం ధర్మవరం పట్టణంలో ఉపాధ్యాయులు విజయోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా వాయిద్యాల మధ్య క్రీడాకారులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఈఓలు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ మాట్లాడుతూ గుంటూరు డాక్టర్స్ గ్రౌండ్లో జరిగినటువంటి లీప్ టీచర్ల టోర్నమెంట్ రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలు పాల్గొనడం జరిగింద న్నారు. సత్యసాయి జిల్లా ఉపాధ్యాయులు జట్టు, జిల్లాస్థాయిలో గెలిచి గుంటూరులో విశాఖపట్నం, ఏలూరు పైన విజయం సాధించి న్నారు. ఫైనల్లో అనకాపల్లి జిల్లా పైన సత్యసాయి జిల్లా 137 రన్స్ చేసి విజయం సాధించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయుల కేవలం పాఠాలతో పాటు వ్యాయామ విద్యల్లో కూడా విద్యార్థులను శారీరకంగా మానసికంగా దృఢంగా చేర్చిదిద్దుతామన్నారు. ఈ క్రీడలు విజయానికి భాగస్వాములైనటువంటి ఎంఈఓ గోపాల్ నాయక్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ,మండల పిడీలు లక్ష్మీనారాయణ,ఎంఈఓలు రాజేశ్వరి దేవి, ఎన్జీవో ఆర్డిటి సంస్థ ఉపాధ్యాయున్లు, ఉపాధ్యాయులు, ఎం ఆర్ సి సిబ్బంది అందరూ చక్కగా సహకరించి టీం వర్క్ చేయడం వల్ల ఈ విజయం సాధ్యమైం దన్నారు. ముఖ్యంగా ఈ టోర్నమెంట్లో కీలక పాత్ర పోషించిన హరీష్ ,రాము సందీప్, ఆనంద నాయక్, వెంకటేష్ నాయక్, అంజి నాయక్, అశోక్, రామాంజనేయులు, వేమ, రఫీ మొదలగు వారు పాల్గొని చక్కగా ఆడారన్నారు. సత్య సాయి జిల్లా గురించి కమిషనర్ విజయ రామరాజు , ఎస్ పి డిబి శ్రీనివాసరావు స్కూల్ గేమ్ ఫెడరేషన్ భానుమూర్తి, భుజంగరావు,శ్రీధర్, రాధాకృష్ణ,చక్కగా ఆర్గనైజ్ చేసి మాకు అన్ని ఏర్పాట్లుచేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ కి అందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కమిషనర్ విజయరామరాజు ఆదేశాల ప్రకారం మండలంలోఉన్నటువంటిగ్రౌండ్లను జాతీయ స్థాయిలోఆడేటట్లుతీర్చిదిద్దుతామని తెలియజేయుచున్నాము.విజయంసాధించినఉపాధ్యాయ క్రీడాకారులను మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలుతెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# 13న మడకశిరలో జరిగే గిరిజ కళ్యాణోత్సవంను జయప్రదం చేయండి

– శ్రీ సాయి దేవాలయం అభివృద్ధి కమిటీ సేవాట్రస్ట్ నిర్వాహకులు



**మడకశిర, ఫిబ్రవరి 11,మనంన్యూస్:** ఇదే నేల 13న శుక్రవారం మడకశిర పట్టణంలోని శ్రీ సద్గురు శిర్డీ సాయిబాబా శ్రీ దత్త బాణలింగేశ్వరస్వామి దేవ స్థానములలో గిరిజా కళ్యాణం మహో త్సవను నిర్వహించనున్నట్లు శ్రీ శిర్డి సాయిబాబా దేవాలయం అభివృద్ధి కమిటీ సేవా ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 8 గంటల వరకుశ్రీ విశాలాక్షి అమ్మవారికి శ్రీ దత్త బాణలింగేశ్వర స్వామి వారికి కల్యాణ మహోత్సవంను అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా కల్యాణోత్సవం పురోహితులు రేకులకుంట వాస్తవ్యులు శ్రీ శేషాద్రి స్వామి. శివయ్య తరఫున దంపతులు యెరగుంటె వాస్తవ్యులు శ్రీమతి ప్రతిభా రోహిత్లు.అమ్మవారి తరఫున దంపతులు మడకశిర వాస్తవ్యులు శ్రీమతి శ్రీ సుమంగళ చంద్రమౌళి.కావున యావన్మశీది భక్తులు ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో సహా విచ్చేసి పార్వతీ పరమేశ్వర స్వామివారిఅనుగ్రహానికి పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు.

# రైలు ద్వారా అరటి ఎగుమతిని చేపట్టేందుకు తగిన సహకారం అందిస్తాం

■ ఎగుమతిదారులు అరటి ఎగుమతి వీలైనంత త్వరగా ప్రారంభించాలి ■ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ ఫిబ్రవరి 11 మనంన్యూస్ :** రైలు ద్వారా అరటి ఎగుమతిని చేపట్టేందుకు తగిన సహకారం అందిస్తామని, ఎగుమతిదారులు అరటి ఎగుమతి వీలైనంత త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రైల్వే ద్వారా తాడిపత్రి నుండి జెఎన్పిటి పోర్టుకు అరటి ఎగుమతులను ప్రారంభించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఉద్యాన శాఖ అధికారులు, అరటి ఎగుమతిదారులు, వాటాదారులతో జిల్లాకలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రీఫర్ కంటైనర్కురూ.10,000ప్రోత్సాహకాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని, ఇందుకోసం కోటి రూపాయలు ఇన్సెంటివ్లను ప్రభుత్వం అందజేయనుందని,ఎగుమతిదారులు రైలు ద్వారా అరటిపండ్ల రవాణాను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తాడిపత్రి నుంచి రైలు ద్వారా అరటిపండ్ల ఎగుమతి చేపట్టేందుకు, అవసరమైన సహకారం అందించేందుకు ఆసక్తిగా ఉన్నారన్నారు. ఇటీవల జరిగిన మంత్రులు, కార్యదర్శుల కాన్ఫరెన్స్లో అరటి ఎగుమతులు పెంచాలని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ప్రభుత్వం నుంచి అవసరమైన సబ్సిడీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇన్సెంటివ్ విషయమై హార్టికల్చర్ ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. అరటి రైలు ఒకసారి విజయవంతం అయితే దీర్ఘకాలికంగా ఎంతో ప్రయోజనం ఉంటుందని, ఎగుమతి దారులు రైలు ద్వారా అరటి పండ్ల ఎగుమతిని వీలైనంత త్వరగా ప్రారంభించాలన్నారు. అరటి నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అన్ని గ్రామాల్లోనూ ఉద్యాన శాఖ ద్వారా రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇరాన్, ఇరాక్, యుఎఇ మరియు ఇతర మధ్యప్రాచ్య దేశాలకు ఎగుమతి చేయడానికి తాడిపత్రి నుండి జెఎన్పిటి పోర్టు వరకు అరటి ఎగుమతులకు సంబంధించి అన్ని ఎగుమతిదారులతోసంభాషించారు. రైలుద్వారా అరటి రవాణాలోపరిష్కరించాల్సినఅంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో హార్టికల్చర్ డిడి ఉమాదేవి, అరటిఎగుమతిదారులు,వాటాదారులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పోస్టల్ అసిస్టెంట్ నింగేశ్వర



**మడకశిర, ఫిబ్రవరి 11,మనంన్యూస్:** గుడిబండ మండల పరిధిలో కుగిరిన పాళ్యం గ్రామానికి చెందిన రామచంద్ర ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన నేపత్యంలో హిందుపురం పోస్టల్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న సి. నింగేశ్వర మానవతా దృక్పతంతో స్పందించారు. రామచంద్ర కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులను మృతుడు రామచంద్ర భార్య పద్మకు ఆయన అందజేశారు. ఈ సందర్బంగా పోస్టల్ అసిస్టెంట్ మాట్లాడుతూ రామచంద్ర మరణం వారి కుటుంబానికి తీరని లోటన్నారు.ఇలాంటి కష్ట సమయంలో సహాయం అందించడం తమ వంతు బాధ్యతగా బావించి ఈ చిన్న సహాయం సీజెసినట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా రామచంద్ర కుటుంబ సభ్యులు పోస్టల్ అసిస్టెంట్ నింగేశ్వరకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు కూడా లింగేశ్వర సేవ కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి చిత్రషేకర్,నాయకులు కృష్ణమూర్తి, వెంకటాద్రి, సన్నప్ప, కావేలప్ప, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# హరిత ధర్మవరం స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా



ఏక్ పెడ్ మా కే నామ్ స్ఫూర్తితో విస్తృతంగా సూర్య హైస్కూల్లో మొక్కల నాటకం

**ధర్మవరం అర్బన్, ఫిబ్రవరి 11,మనం న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గాన్ని పచ్చదనంతో నింపేందుకు విస్తృత స్థాయిలో మొక్కల నాటే కార్యక్రమాలు చేపడు తున్నామని చెప్పారు.పర్యావరణ సమతుల్యత, భవిష్యత్ తరాల సంక్షేమం కోసం చెట్ల పెంపకం అత్యంత అవసరమని, మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు.బుధవారం ధర్మవరం పట్టణంలోని సూర్య హైస్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని, పాఠశాల కరస్పాండెంట్ నరేంద్రబాబు, పాఠశాల సిబ్బందితో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రేరణతో దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు ప్రజలను భాగస్వాముల్ని చేయాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమ స్ఫూర్తితో, అదే భావజాలాన్ని ధర్మవరం నియోజకవర్గంలో విస్తృతంగా అమలు చేయాలనే సంకల్పంతోరాష్ట్రఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు హరిత ధర్మవరం స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా భారీ స్థాయిలో మొక్కల నాటే కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 10,000 మొక్కలు నాటే మహత్తర లక్ష్యంతో చేపట్టిన ఉద్యమానికి కొనసాగింపుగా.ఈ సందర్భంగా వారు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు ప్రారంభమైన ఏక్ పెడ్ మా కే నామ్కార్యక్రమందేశవ్యాప్తంగాప్రజల్లో పర్యావరణంపై చైతన్యం పెంచుతోందని అన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో. ఈ కార్యక్రమంలోపాఠశాలకరస్పాండెంట్ నరేంద్ర బాబు,గీతాంజలిరిటైర్డ్ఎంప్లాయిస్ పెన్షన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చలపతి , సీతారామయ్య గర్ల్స్ జూనియర్కాలేజీకరస్పాండెంట్ సీతారా మయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, పేరెంట్స్ స్థానిక నాయకులు,పార్టీకార్యకర్తలు పాల్గొని మొక్క లు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






## ఎల్వి ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో నీలకంఠాపురం శాంత జయరాం కంటి అస్పత్రిలో ఉద్యోగాలు కోసం దరఖాస్తులు ఆహ్వానం

**మడకశిర, ఫిబ్రవరి 11,మనంన్యూస్:** ఎల్. వి. ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నీలకంఠాపురం డాక్టర్ శాంతా డాక్టర్ జయరాం కంటి అస్పత్రిలో వివిధ ఉద్యోగాలు కోసం నిరుద్యోగులైన యువతి, యువకులు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అస్పత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు మా సంస్థకు అనుబంధంగా ఉన్న 10 విజన్ సెంటర్లలో పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదన్నారు.ఖాళీగా ఉన్న పోస్టులు:విజన్ టెక్నీషియన్,ఫీల్డ్ వర్కర్స్,హాస్పిటల్ మేనేజ్మెంట్ (డి ఎచ్ ఎం),నర్సింగ్ అసిస్టెంట్ (ఓ ఎన్ ఏ.)విద్యార్హతలు అర్హతలు:10వ తరగతి, ఇంటర్మీడియట్ లేదా ఏదైనా డిగ్రీ. వయస్సు: 18 నుండి 23 సంవత్సరాల లోపు ఉండాలన్నారు.పని చేయాల్సిన ప్రాంతాలు:అగళి, రోళ్ల, గుడిబండ, మడకశిర, అమరాపురం, సేవా మందిరం,పరిగి లేపాక్షి,మిడిగేసి, మధుగిరి.ఇంటర్వ్యూ వివరాలు:తేదీ: నేడు 12న గురువారంఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వేదిక డాక్టర్ శాంత జయరామ్ కంటి ఆసుపత్రి, నీలకంఠాపురం. ముఖ్య గమనిక: ఇంటర్వ్యూకి వచ్చే వారు తమ అప్డేటెడ్ రిజమ్ (బయోడేటా), ఒరిజినల్ సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలతో హాజరుకావాలన్నారు. మరింత సమాచారం కోసం సంప్రదించాల్సిన నంబర్లు: మరిన్ని వివరాలకు వెంటనే కాల్ చేయండి:76610 76488,98850 72709 వారు తెలిపారు.



## ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభయ కార్యక్రమం

– హై రిస్క్ గర్భవతులకు ప్రత్యేక వైద్య పరీక్షలు

– వైద్యాధికారిని శ్రావణి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య పరీక్షలు





**బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 11 మనం న్యూస్ ప్రతినిధి:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభయాన్ కార్యక్రమము లో భాగంగా వైద్యాధికారి డాక్టర్ శ్రావణి ఆధ్వ ర్యంలో 82 మంది హై రిస్క్ గర్భవతులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహి ంచి, అవసరమైన వారికి ఉచిత స్కానింగ్ లకు పంపించడం జరిగింది, అలాగే హై రిస్క్ గర్భవతులకు బిపి, షుగర్, హెచ్ బి ఎస్ ఏజీ, హెచ్ఐవి, సిఫిలిస్ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. హైరిస్క గర్భవతులకు సమతుల్య ఆహారము, డాక్టర్ చెకప్ లు, కాన్పు సమయంలో తీసుకోవలసి నటువంటి జాగ్రత్తలపై, మరియు కిల్కారి ఫోన్ కాల్స్ పైన ప్రత్యేక అవగాహన కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమానికి వచ్చిన హైరిస్కు గర్భవతులకు పసుపుల బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేయడమైనది, వారికి వైద్య అధికారిని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మోహన్ రావు ,పిహెచ్ఎన్సుజాత,నాగలక్ష్మమ్మ, డిప్యూటీ హెచ్ఈఓ ఫాతిమా, సూపర్వై జర్ విజయ లక్ష్మి,, లాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు,మహిళ ఆరోగ్య కార్య కర్తలు యం ఎల్ హెచ్ పి లు,మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## శుభ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యేలు



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 11, మనంన్యూస్**: ధర్మవరం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ నందు మున్సిపల్ వైస్ చైర్మన్ జయరామిరెడ్డి, వైకాపా నాయ కుడు శంకర్ రెడ్డి ఇంట జరిగిన నిశ్చితార్థ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజర య్యారు. వీరితోపాటు ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులు హాజరయ్యారు.



# జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన నగర పాలక సంస్థ కమిషనర్

**అనంతపురం,కలెక్టరేట్ ఫిబ్రవరి 11 మనంన్యూస్** : అనంతపురం కలెక్టరే ట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను నూతన నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. అలాగే అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ ను నూతన నగర పాలక సంస్థ కమిషనర్ కలిసి పూలమొక్క అందించారు.



## బెంగళూరు నుండి అనంతపురం మీదుగా విజయవాడ వరకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును నడపాలి



రైల్వే శాఖ మంత్రిని కోరిన ఎంపీ పార్థసారథి

**అనంతపురం ఫిబ్రవరి 11 మనంన్యూస్ ప్రతినిధి :** బెంగుళూరు నుండి విజయవాడ వరకూ అనంతపురం మీదుగా వందేభారత్ ఎక్స్ప్రెస్ రైలును నడపాలని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె. పార్థసారధి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కోరారు. తిరుపతి, అనంత పురం, మార్కాపురం, నరసరావుపేట, గుంటూరు మార్గాల మీదుగా ప్రారంభించే ప్రతిపాదనను అమలు చేయాలని కోరుతూ ఆయన రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖ రాశారు.ఇది ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన అంశమని ఆయన లేఖలో పేర్కొన్నారు.ఈ ప్రతిపాదిత రైలు సేవలు ఎంతో ప్రాముఖ్యత కలిగినవని అన్నారు. ఈ మార్గం ద్వారా అనంతపురం, విజయవాడ ప్రాంతాల మధ్య రైల్వే అనుసంధానం గణనీ యంగా మెరుగు పడుతుందన్నారు. ప్రస్తుతం ఈ రెండు ప్రాంతాల మధ్య ప్రత్యక్ష రైలు సేవలు చాలా పరిమితంగా ఉన్నాయన్నారు. ఈ కొత్త వందే భారత్‌రైలు ప్రారంభమైతే ప్రజలకు వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అవకాశాలు లభిస్తా యన్నారు.ప్రస్తుతం వందే భారత్ రైళ్లు దక్షిణ భారతదేశంలో మంచి విజయాన్ని సాధించా యన్నారు. ఈ రైలు పట్ల ప్రయాణికుల నుండి అద్భుతమైన స్పందన లభిస్తోందన్నారు.ఈ నేప థ్యంలో, అనంతపురం విజయవాడ మార్గంలో కూడా ఈ సేవలను ప్రారంభిస్తే, ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు విస్తృతంగా మెరుగు పడతాయన్నారు. ఈ మార్గం ద్వారా అనేక పట్టణాలు, విద్యాసంస్థలు, వ్యాపార కేంద్రాలు అనుసంధానం అవుతాయన్నారు..అనంతపురం జిల్లా ఆర్థికంగా, సామాజికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని,ఈ నేపథ్యంలో మెరుగైన రైల్వే సదుపాయాలు కల్పించడం అత్యవసరమ న్నారు.. వందే భారత్ వంటి ఆధునిక రైలు సేవలు అందుబాటులోకి వస్తే, ప్రజల ప్రయాణ సమయం తగ్గి అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు.కావున ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి, బెంగళూరు నుండి విజయవాడ వరకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును తాను సూచించిన మార్గంలో ప్రారంభించాలని ఎంపీ పార్థసారథి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



**అనంతపురం, కలెక్టరేట్ ఫిబ్రవరి 11 మనంన్యూస్ :** రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకో వాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబ ంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ, సివిల్ సప్లయిస్, రీసర్వే, అగ్రికల్చర్, తదితర అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, రీసర్వే ఎడి, డిఎస్ఓ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అంశాలకు సంబంధించిన అర్జీలను పెండింగ్ లేకుండా పరి ష్కరించాలనిఆదేశించారు.మ్యుటేషన్ దరఖాస్తు లను గడువులోపు పరిష్కరించాలన్నారు. మండల వారిగా పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయాలన్నారు. పిజిఆర్ఎస్, ఎపి సేవా/ మీసేవ సర్వీసులనువేగంగాపరిష్కరించాలని ఆదేశించారు. రీసర్వేకు సంబంధించి ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 గ్రామాల్లో ఆయా ప్రక్రియలను గడువులోపు పూర్తి చేయాలన్నారు.ఈవీడియోకాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల, సర్వే ఎడి రూప్ల నాయక్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్‌కోఆర్డినేషన్‌సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, పిజిఆర్ఎస్ డిటి జయశ్రీ, ఈ-డిస్టిక్ మేనే జర్ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల స్వయం ఉపాధికి ఇగ్నైట్ శిక్షణ

జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్




**అనంతపురం, ఫిబ్రవరి 11 మనం న్యూస్ ప్రతినిధి :** విభిన్న ప్రతిభావంతుల స్వయం ఉపాధి సమ్మిళిత వ్యవస్థాపకత అభివృద్ధి దిశగా ఇగ్నైట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని అహుడా కార్యాల యంలో ఇగ్నైట్ శిక్షణ కార్యక్రమానికి సంబం ధించిన ప్రచార పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ ఆవి ష్కరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త" లక్ష్యసాధన దిశగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనంత పురము స్పోక్ ఆధ్వర్యంలో ఇగ్నైట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. దీని ద్వారా స్వయం ఉపాధి దిశగా అవసరమైన నైపుణ్యాభివృద్ధి, వ్యాపార శిక్షణ, స్టార్టప్ అవగాహన, మార్కెటింగ్ వ్యూహాలు, ప్రభుత్వపథకాలపైసమగ్రశిక్షణ అందించ నున్నట్లు తెలిపారు.ఇందుకువిభిన్నప్రతిభా వంతుల సంక్షేమ శాఖ, సామాజిక సంక్షేమం, డిఆర్డీఏ, కార్మిక శాఖ, పంచాయతీరాజ్, మున్సి పల్ పరిపాలన శాఖలు విభిన్న ప్రతిభావంతులకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశిం చారు. ఈ శిక్షణ కార్యక్రమం కేవలం 1840 సం వత్సరాల మధ్య వయస్సు గల ప్రత్యేక అవసరా లున్న వ్యక్తులు, దివ్యాంగులు, ఎల్.జీ.బి.టి.క్యూ వ్యక్తుల కోసం ఉచితంగా వసతి సదుపాయంతో మార్చి 02 నుండి 16వ తేదీ వరకు నిర్వహిం చనున్నట్లు జే.సి. తెలిపారు. శిక్షణ అనంతరం ఎంపికైన అభ్యర్థులకు మూడు నెలలపాటు మెం టరింగ్, అనుసరణ శిక్షణ కూడా కొనసాగు తుం దన్నారు. కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు ముందస్తుగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఆర్ఐటిహెచ్ అనంతపురము ఏజిమెయిల్.కామ్ కు మెయిల్ చేయవచ్చన్నారు. లేదా 9100332660 7729932987 నంబర్ల ను సంప్రదించాలని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓడా.హఫీజ్‌బాషాతెలిపారు. ఈ కార్యక్రమాన్ని గుర్తింపు ఫౌండేషన్, డి.ఇ, హెచ్.యు.బి, ఏ.ఐ.సి ఎస్.కె.యు,ఆర్డీటీ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖల సహకారంతో సంయుక్తంగా అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో రతన్ టాటా ఇన్నోవేషన్‌హబ్‌అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరా రెడ్డి జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

– మాజీ ఎమ్మెల్యే కరి కెర సుధాకర్



**మడకశిర, ఫిబ్రవరి 11,మనంన్యూస్:** నేడు గురువారం మడకశిర పట్టణంలో జరిగే మాజీ మంత్రి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి వారి 69వ జన్మదిన వేడుక లను విజయవంతం చేయాల్సిందిగా మడకశిర స్థానిక మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్ తెలిపారు. బుధవారం మడకశిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అయన మాట్లా డుతూ ఉమ్మడి ఆంధ్రరాష్ట్ర ప్రజల అభిమాన నాయకులు, మడక శిర ముద్దుబిడ్డ, రాజకీయ రారాజు, సింహగిరి సింహం డాక్టర్‌రఘువీరారెడ్డి వారి 69వ జన్మదినం సందర్భంగా నేడు గురువారం ఉదయం 10. గంటలకు మడకశిర పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్‌నందు(కట్టమీద) జన్మదినోత్సవ వేడుకలకను కాంగ్రెస్‌పార్టీనాయకులు,కార్య కర్తలు, యువకులు, అభిమా నుల ఆధ్వర్యంలో నిర్వహించే 69వ జన్మదిన వేడు కలను అంగ రంగా వైభవంగా నిర్వ హించడం జరు గుతుం దన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు, నాయకులు,రఘువీరారెడ్డి వారి అభి మానులు, యావన్మంది ప్రజలు ఈ వేడుక లకు తప్పకుండా హాజరు కావాల్సిందిగామాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో మడకశిర మండల కన్వీనర్ టీవీఎస్ మంజునాథ్, పట్టణ అధ్యక్షుడు బాబుప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్లు కోడిపల్లి రంగనాథ్, తాళికెరరంగస్వామి, వరుణ్ శెట్టి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైల క్షేత్రానికి ఇరుముడితో శివ స్వాముల పయనం



**రాప్తాడు, ఫిబ్రవరి 11, మనంన్యూస్:** హర హర మహాదేవ శంభో ...శంకరా.. ఓం నమశ్శివాయ అంటూ భక్తుల శివనామస్మరణతో రాప్తాడు మారుమోగిపోయింది. 41 రోజులు శివ దీక్షాకాలం ముగియడంతో రాప్తాడుకు చెందిన 70 మంది శివ స్వాములు భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనార్థం శ్రీశైల క్షేత్రానికి తరలి వెళ్లారు. బుధవారంరాప్తాడులోనిస్థానిక ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో గురు స్వామి గవ్వల మల్లికార్జున చేతుల మీదుగా ఇరుముడులు శివ స్వాములు భక్తిశ్రద్ధలతో ఇరుముడులు కట్టుకున్నారు. ఉదయం స్థానిక ఉమా నీలకంఠేశ్వర స్వామిఆలయంలోగురు స్వామి గవ్వల మల్లికార్జున ఆధ్వర్యంలో ఉమా నీలకంఠేశ్వర స్వామికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం వంటి విశేష పూజలను శివ స్వాముల ద్వారా చేపించారు. అనంతరం గురుస్వామి గవ్వల మల్లికార్జున శ్రీశైలంకు వెళుతున్న 70 మంది శివ స్వాములకు

## 70 మంది స్వాముల ఇరుముడి

తానేస్వయంగాఇరుముడి కట్టించారు. అనం తరం శివ స్వాములు ఆలయం చుట్టూ ఓం హరోం... హర... శంభో శివశంకర... ఓం నమశ్శివాయ... హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామస్మరణ మారు మోగింది. ఇరుముడి కార్యక్రమం కుటుంబ సభ్యులు బంధుమిత్రుల కోలాహలం మధ్య భక్తిశ్రద్ధలతో జరిగింది. శివ స్వాములు ఆలయం నుంచి పాదయాత్రగా స్థానిక మారేమ్మ, పెద్దమ్మ ఆలయం మీదుగా స్థానిక బస్టాండు మీదుగా శివనామ స్మరణతో మారు మోగుతున్న వీధుల మీదుగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల కోలా హాలం మధ్య స్థానిక ముత్యాలమ్మ ఆలయం వరకు చేరుకున్నారు. అక్కడ ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ స్వాములకు వీడ్కోలు పలికేందుకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. అనంతరం అక్కడి నుంచి వాహనాల్లో శ్రీశైల మల్లన్న దర్శనానికి బయలుదేరి వెళ్లారు.

# జగనన్నను మరొక్కసారి సిఎం చేసుకుందాం

■ వైసిపి మరింత బలోపేతానికి కలసికట్టుగా పాటుపడుదాం ■ ఎంపీపీ ఈరన్న సర్పంచ్ సదానందగౌడ



**అమరాపురం, ఫిబ్రవరి 11,మనంన్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరొక్కసారి రాష్ట్రముఖ్యమంత్రి చేసుకునేందుకు మనమందరం, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పాటుపాదుదామని ఎంపీపీ ఈరన్న, స్థానిక సర్పంచ్ గిరిజమ్మ సదానందగౌడలు తెలిపారు.అమరాపురం మండలం, పంచాయతీ కేంద్రమైన తమ్మడేపల్లిలో వైసిపి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిఆదేశాలమేరకు పంచాయతీ కమిటీలునియామకంలోభాగంగాబుధవారం తమ్మడేపల్లి పంచాయతీ వైసిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశంనిర్వహించడంజరిగిందన్నారు. పంచాయతీ పరిధిలో 100మంది జగనన్న సైనికులకు ఐడి కార్డులతో పాటు రూ 5లక్షలు ప్రమాద భీమా తదితర భద్రత కల్పించడం జరుగుతుందన్నారు. కావున స్థానిక నాయకులు, కార్యకర్తలు కలసి 100 మంది జగనన్న సైనికులను ఎంపిక చేసేందుకు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నారాయణగౌడ, మాజీ డైరక్టర్ వీరక్యాత రాయప్ప, బిసి సెల్ అధ్యక్షుడు శివకుమార్,మాజీ మండల కన్వీనర్ అనిల్ కుమార్, నాయకులు ఈరలింగప్ప, యంజేరప్ప, చంద్ర శేఖర్ యాదవ్, ప్రేమ్ కుమార్ యాదవ్, వెంకటస్వామి తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13న కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేయండి : ఎస్టీయూ




**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :** ఫిబ్రవరి 13వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎస్టీయూ జిల్లా కార్యాలయం నందు ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం మేనిఫెస్టోసాక్షిగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్య ధోరణి నిరసిస్తూ రాష్ట్ర సంఘం ఇచ్చిన దశల వారీ ఉద్యమంలో భాగంగా ఫిబ్రవరి 13న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నానిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరి 20నెలలు కావస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు నాడు ఇచ్చిన ఎన్నికల హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణమన్నారు. ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ ఇస్తామని నమ్మబలికి రెండున్నర సంవత్సరాలు పీఆర్సీ ఆలస్యమవుతున్నా కనీసం పీఆర్సీ కమిటీ కూడా వేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సకాలంలో పీఆర్సీ ఇవ్వకపోవడంతో ప్రతి ఉద్యోగి నెల నెల వేళల్లో నష్టపోతున్నా.. నష్ట నివారణ చర్యలో భాగంగా మధ్యంతర భృతి కూడా ప్రకటించకపోవడంఎంతవరకుసమంజసమని ప్రశ్నించారు. వెంటనే పీఆర్సీ కమిటీని నియమించి, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత పీఆర్సీ డీఏ బకాయిలు వేల కోట్లు పేరుకుపోయాయని తక్షణం వాటి చెల్లింపులకు రోడ్ మ్యాప్ ప్రకటించి ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. జీపీఎస్, సీపీఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు మెమో 57 మేరకు పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల సూచికి అనుగుణంగా చెల్లించాల్సిన డీఏలు నాలుగు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే పెండింగ్‌లోఉన్నడీఏలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.పదవీవిరమణచేసినఉద్యోగులకు అందాల్సిన పదవీ విరమణ సౌలభ్యాలు నెలల తరబడి ఆలస్యం అవుతున్నాయని, పదవీ విరమణ చేసిన ఉద్యోగికి పదవీ విరమణ చేసిన మరుసటి రోజే పదవీ విరమణ సౌలభ్యాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోరుతూ 13న నిర్వహిస్తున్న కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలోఉపాధ్యాయునీఉపాధ్యాయులుహాజరై విజయవంతంచేయాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోరాష్ట్రఅదనపుప్రధానకార్యదర్శి జి.సూర్యుడు, రాష్ట్ర ఆర్థిక కమిటీ మెంబర్ వి.రాజశేఖర్, జిల్లా గౌరవాధ్యక్షుడుశివయ్యచారి, జిల్లా ఆర్థిక కార్యదర్శి జి.మల్లిఖార్జున, రాష్ట్ర కౌన్సిలర్లు కె.కృష్ణ మోహన్, నాగభూషణ, మండల నాయకులు వై.రవి, నిట్టూరు చంద్రశేఖర రావు,రామ కృష్ణ, శ్రీనివాసులు, మహేష్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానం



**అనంతపురం, ఫిబ్రవరి 11, మనంన్యూస్** : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డా.ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్నదానం చేశారు. శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో విద్యార్థులకు బుధవారం అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు సాయి వర్షిని పుట్టినరోజు సందర్భంగా ఆమె తండ్రి జనార్దన్ రెడ్డి, తల్లి సునీత, నాయనమ్మ లక్ష్మీనారాయణమ్మ, తాత ఆదినారాయణ రెడ్డి, వారి సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించారు. విద్యార్థులకు అన్నదానంతో పాటు ఒక బియ్యం ప్యాకెట్, బిస్కెట్లు, చాక్లెట్లు ఇచ్చి, అలాగే అవగాహన కార్యక్రమాన్ని నిర్మలమురళి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఉన్న దానిలో విద్యార్థులు సర్దుకుపోయే మనస్తత్వాన్ని కలిగి ఉండాలన్నారు. చదువుకు మించిన సంపద లేదన్న విషయాన్ని గ్రహించి ప్రతి ఒక్కరూ చదువులో రాణించాలన్నారు. మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని, సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని చెప్పారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు శ్రీ స్వామి సత్యాత్మానంద, చక్రపాణి, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

■ ఎల్‌డిఎం నరేష్ రెడ్డి ■ రూడ్ సెట్‌లో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు




**అనంతపురం ఫిబ్రవరి 11మనంన్యూస్ ప్రతినిధి :** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎల్.డి.ఎం. జి. నరేష్ రెడ్డి సూచించారు.నగర శివార్లలోని రూడ్ సెట్ కార్యాలయంలో బుధవారం కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథిగా ఎల్. డి. ఎం నరేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లో వచ్చే అపరిచిత లింకులను ఓపెన్ చేయరాదన్నారు. ఒకవేళ ఏదైనా సైబర్ క్రైమ్ కు గురి అయితే వెంటనే సంబంధిత బ్యాంకుకు తెలియజేసి మీ ఖాతాను భద్రపరచు కోవాలన్నారు. సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలన్నారు. సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలన్నారు.కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం అనురాధ, రూడ్ సెట్ సంస్థ డైరెక్టర్ విజయలక్ష్మితో పాటు ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతలపై వాహనదారులకు అవగాహన

**అనంతపురం ఫిబ్రవరి 11మనం న్యూస్ ప్రతినిధి:** నగరంలోని టవర్ క్లాక్ వద్ద బుధవారం స్థానిక ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సురక్ష వాహనం ద్వారా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం జరి గింది. ఈ సందర్భంగా సురక్ష వాహనంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారాట్రాఫిక్‌రూల్స్‌కు సంబంధించిన అవగాహన వీడియోలను ప్రదర్శించారు. హెల్మెట్ ప్రాముఖ్యత, సీట్ బెల్ట్ వినియోగం,మద్యంసేవించివాహనంనడపడం వల్ల జరిగే ప్రమాదాలు, అతివేగం, వాటి దుష్పరిణామాల గురించి తెలియజేసారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలువంటి అంశాలను వివరంగా చూపించారు. వీడియోల అనంతరం ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు ముఖ్య సూచనలుచేసారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాహనదారులు, పాదచారులు స్పందించి ట్రాఫిక్ నియమాలపై అవగాహన పొందారు.



## అమరాపురంలో అక్షర ఆంధ్ర శిక్షణ తరగతులు

- ఎంపీడీఓ రామారావు



**అమరాపురం, ఫిబ్రవరి 11,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం లోని భారతి గ్రామ సంఘం పరిధిలో బుధవారం అక్షర ఆంధ్ర శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఎంపీడీఓ రామారావు తెలిపారు. ఎంపీడీఓతో పాటు వెలుగు ఏపీఎం ముత్యాలు, విఓఏ, సచివాలయ సిబ్బంది వెల్ఫర్ అసిస్టెంట్స్ లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ సంఘం మహిళలకుచిన్న చిన్న పదాలు , కూడికలు ఏ విధంగా చేయాలి, మహిళలు బాగా చదువు నేర్చుకుంటే మోసాలకు గురికాకుండా ఉంటారని, రాబోయే రోజులు లలో అన్నీ కూడా ఆన్లైన్ వ్యవస్థ వచ్చి డిజిటలైజేషన్ ప్రక్రియతో మీరు తీసుకొంటున్నా అన్నీ లోన్లు కూడా యాప్ ల ద్వారా కట్టే అవసరం ఉంటుందన్నారు. కాబట్టి దానికి కూడా కొంచెం నేర్చుకొనే ఆవకాశం ఉంటుందనే ముందస్తు గా అక్షర ఆంధ్ర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ విషయాలు పై ప్రభుత్వం సరఫరా చేసిన పుస్తకాలను చూసి అక్షరాలు చెపుతారు, మీరు రోజు ఒక గంట పాటు వచ్చి వాటిని విషయాలు నూ నేర్చుకోవాల్సిందిగా పలు సూచనలు, సలహాలు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వి ఓఏలు,గ్రామ సంఘం లీడర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

- ప్రిన్సిపల్ అపర్ణ



**అమరాపురం, ఫిబ్రవరి 11, మనంన్యూస్:** అమరాపురం మండలంలోని హలకూరు సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో ఐదవ తరగతి నుంచి నుంచి ఇంటర్ తరగతులు విద్యాబ్యాసం ప్రవేశాలకు 2026-27 అకాడమిక్ సంవత్సరానికి చేరే విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ అపర్ణ తెలిపారు.బుధవారం తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు.ఈ సదావకాశాన్ని సంబంధిత విద్యార్థినిలు సద్వినియోగశీ చేసుకుని లబ్ది పొందాల్సిందిగా ప్రిన్సిపల్ అపర్ణ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## గ్లోబల్ జెన్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులను అభినందించిన సబ్ కలెక్టర్

**పెనుకొండ ఫిబ్రవరి 11 మనం న్యూస్ :** నేషనల్ టీచర్స్ కౌన్సిల్, నేషనల్ లెవెల్ ఒలంపియాడ్ ప్రతిభా పరీక్ష 2025 వ సంవత్సరం నవంబర్ నెలలో నిర్వహించగా, ఈ పరీక్షల నందు నందు గ్లోబల్ జెన్ సీబీఎస్సీ విద్యార్థులు విశేష ప్రతిభను కనపరచి ప్రత్యేకమైన గుర్తింపును పొందారని పాఠశాల కరస్పాండెంట్ యు శ్రీనివాసులు తెలిపారు. 5 వ తరగతికి చెందిన టీఎస్ స్కందన్ ( హాల్ టికెట్ నెంబర్ 525110 15117) ది జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించాడని మరియు 9వ తరగతికి చెందిన ముగ్గురు విద్యార్థులుబంగారు పతకాలను,గణిత విభాగం నందు 23 మంది విద్యార్థులు బంగారు పతకాలను, సాంఘిక శాస్త్రం నందు 5 గురు విద్యార్థులు రజిత పతకాలను సాధించారన్నారు. వీరందరినీ పెనుకొండ సబ్ కలెక్టర్ ఆనంద్ కుమార్ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు అభినందించారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన ఉపాధ్యాయులను, తల్లితండ్రులను, పాఠశాల ప్రిన్సిపాల్స్ డైరెక్టర్స్లను కరస్పాండెంట్ యు శ్రీనివాసులు అభినందించారు



# అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల పెండెన్సీని తగ్గించండి

జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం. ఫిబ్రవరి 11 మనం న్యూస్ ప్రతినిధి:** అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల పెండెన్సీ ని తగ్గించాలని జిల్లా ఎస్.పి జగదీష్ సూచించారు.స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లాలోని పోలీసు అధికారులతో ఆయన నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగాజిల్లాలో పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పొక్సో, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాల దొంగతనం, మిస్సింగ్స్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సి.ఆర్.పి.సి కేసులు, ఎన్ఫోర్స్ మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ లో ఉన్న ఎన్ బి డబ్ల్యూ ఎస్, ఎన్.డి.పి. ఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిళ్ల వారీగా జిల్లా ఎస్.పి పోలీస్ అధికారులతో సమీక్షించారు. కేసుల ఛేదింపునకు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు చేసారు.ఇందులో మెళకువలను అధికారులకు దిశా నిర్దేశం చేశారు.పోలీస్ స్టేషన్ల వారీగా యు.ఐ కేసులు తగ్గించు కోవాలన్నారు. వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకు రావాలన్నారు. దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జిషీట్లు ఏమాత్రం ఆలస్యం లేకుండా ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెలలో జరుగనున్న లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రజలు బాగా వినియోగించుకునేలా కృషి చేయాలని సిబ్బందిని కోరారు. ఇందుకు ఇప్పటి నుండే కసరత్తు చేయాలని సూచించారు.పొక్సో కేసులు, రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలన్నారు. హత్య, ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తును సమగ్రంగా చేపట్టాలన్నారు. మహిళల,చిన్నారులఅదృశ్యంకేసులలో అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కేసులకు సంబంధించిన అన్ని వివరాలను సి.సి.టి.ఎన్.ఎస్ లో విధిగా నమోదు చేయాలని ఎస్పీ ఆదేశించారు.రాత్రిపూట గస్తీని పెంచి, డైనమిక్, బీట్స్, ఆస్తి నేరాలు జరిగే ప్రాంతాలపై నిఘా పెంచాలన్నారు. దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకొని ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. రౌడీ షీటర్ల, పాత నేరస్థుల స్థితిగతులను పరిశీలించాలన్నారు. ఎస్.సి, ఎస్.టి కేసులలో విచారణ త్వరగా పూర్తిచేసి, కోర్ట్ లో చార్జిషీట్లను నిర్ణిత సమయంలో దాఖలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాలనివారణకోసం ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ ద్వారా రోడ్డు ప్రమాద డేటానువిశ్లేషించాలన్నారు. ఎక్కువగా యాక్సిడెంట్లు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాల న్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైవింగ్ చేసే మైనర్లు, వారి తల్లిండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ సురక్ష డిజిటల్ వాహనం ద్వారా సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ అందరూ తమ తమ ఇళ్లలో కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పేకాట, మట్కా, కోడిపందేలు,చట్టవ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచి వాటిని కట్టడి చేయాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ పెంచాలని, తద్వారా నేరాలనియంత్రణ,శాంతిభద్రతలపరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయని ఆయన సూచనలు చేశారు..జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పని సరిగా అమలు చేయాలన్నారు. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శనను తప్పనిసరిగా చేయాలన్నారు.ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల ప్రజలకు సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుందన్నారు..వృత్తి నైపుణ్యాన్ని మెరుగు పరుచుకుంటూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించాలని ఎస్.పి సూచించారు.నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తీ చేయడం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం, తదితర విధులలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసారు.ఈనేరసమీక్ష సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్వినిమణిదీప్,డీఎస్పీలువి.శ్రీనివాసరావు, రవి బాబు,ఏ.శ్రీనివాస్,మహబూబ్‌బాషా, సూర్యనారాయణరెడ్డి,జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, పాల్గొన్నారు.

# పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధం..

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున.



**అనంతపురం ఫిబ్రవరి 11 మనం న్యూస్ ప్రతినిధి :** మన దేశానికి స్వాతంత్ర్యము రాక మునుపు నుండి పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తన అనునాయుల కోసం అక్రమంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యంగా గురువారం తలపెట్టిన రైతు,కార్మిక, కర్షక జాతీయ సమ్మెను జయప్రదంచేయాలనిమల్లికార్జున పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు కర్షకులు రైతాంగ వ్యతిరేక విధానాలను తీవ్రతరం చేయడంతో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకురావడం పట్ల దేశవ్యాప్తంగా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. అలాగే భారతదేశ రైతాంగానికి వ్యతిరేకంగా అమెరికా దేశంతో ఫ్రీ ట్రేడ్ ఒప్పందం వల్ల నష్టం జరిగే ప్రమాదం ఎక్కువ ఉందన్నారు. అమెరికా నుంచి వ్యవసాయ ఉత్పత్తులైన పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, పాలు, పాల ఉత్పత్తులు దిగుమతి ఉచితంగా చేసుకోవడం వల్ల భారతదేశంలో ఉన్న రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికే మద్దతు ధర లేక పంటలు సరిగా పండక అప్పులు పెరిగి వ్యవసాయం భారమైన ప్రస్తుత పరిస్థితుల్లో ఈ రకమైన రైతు వ్యతిరేక అమెరికా ఒప్పందాల వల్ల ఇంకా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ దేశాన్ని అమెరికాకు తాకట్టు పెట్టే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నాలు చేశారన్నారు.ఇది ఈ దేశానికి చాలా ప్రమాదకరమన్నారు., అలాగే గ్రామీణ వ్యవసాయ కూలీలను కడుపు కొట్టే విధంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్నిరద్దుచేసి తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. వికసితభారత్ వి రామ్ జీ పేరుతో తెచ్చిన పథకం వల్ల వ్యవసాయ కూలీలు తిరిగి వలస బాట పట్టే ప్రమాదం ఏర్పడడంతో పాటు గ్రామీణ అభివృద్ధి కూడా కుంటుపడే అవకాశాలు ఉన్నాయన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి ఈదేశంలో ఉత్పత్తిలో భాగమైన కార్మికులు రైతులు వ్యవసాయ కూలీల పట్ల తన దాడిని తీవ్రతం చేశారన్నారు. దీనికి నిరసనగా కార్మిక సంఘాలు, రైతు సంఘాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను తలపెట్టారన్నారు.కార్మికులు,రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదంచేయాలని మల్లికార్జున పిలుపునిచ్చారు.

# తాగునీటి సమస్యల కోసం ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజ నాయుడు

**అనంతపురం, ఫిబ్రవరి 11 మనంన్యూస్ప్రతినిధి :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో తాగునీటి సమస్యల పరిష్కారం కోసం జిల్లా పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరా, సంబంధిత సమస్యలు ఎదురైన పక్షంలో ప్రజలు ఫోన్ ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సంప్రదించాలన్నారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజేసి వేగవంతంగా పరిష్కరిం చేందుకు తాము చర్యలు తీసుకుంటామన్నారు. 9701745437 నెంబర్ కు ఫోన్ చేసి తాగునీటి సమస్యలు తెలియజేయాలన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సేవలను వినియోగించుకొని తాగునీటి సమస్యలను తెలియజేయాలని జిల్లా పంచాయతీ అధికారి కోరారు.

## ఆకట్టుకున్న పౌరాణిక నాటక ప్రదర్శన



**చెన్నేకొత్తపల్లి ఫిబ్రవరి 11 మనంన్యూస్ :** చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో బుధవారం రాత్రి ప్రదర్శించిన పౌరాణిక నాటకంలో పాత్రికేయుడు ఎ.ప్రవీణ్ కుమార్ ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రవీణ్ కుమార్ ప్రదర్శనకు వీక్షకులు కరతాల ధ్వనులతో అభినందించారు. మనం దినపత్రిక ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో బి. రవి గులాబీ మాలతో పాత్రికేయుడు ప్రవీణ్ ను సత్కరించారు. పాత్రికేయులు బాబావలి, సోమందేపల్లి ఆదినారాయణ, డాక్టర్ హరి, సాయి ప్రసాదు మీసేవ నందుకు కుమార్ రెడ్డి, ఆదినారాయణ, శ్రీనివాసులు, కావేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ సమర్పణ దివస్







**అనంతపురం ఫిబ్రవరి 11 మనంన్యూస్ :** పండిత్ దీనదయాళ్ ఉపా ధ్యాయ సమర్పణ దివస్ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించివినమ్ర నివాళు లు అర్పించినట్లు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అనంతపురం జిల్లాఅధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య బుధవారంఒకప్రకటనలో తెలిపారు. మహిళా మోర్చా తరపున మహిళా కమిటీ నేతలతో కలిసి ఈ కార్యక్ర మంలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా పండిత్ దీనదయాళ్ వర్ధంతి వేడుకలు

– విశ్వ గోమాత ఆశ్రమం నిర్వాహకులు నాగరాజు



**మడకశిర, ఫిబ్రవరి 11,మనంన్యూస్:** మడకశిర మండలం, పంచాయతీ కేంద్రమైన మెళవాయి గ్రామంలోని విశ్వ గోమాత ఆశ్రమంలో పండిత్ దీనదయాళ్ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించినట్లు విశ్వ గోమాతఆశ్రమంనిర్వాహకులుగోమాత నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా దీన దయాళ్ చిత్ర పటానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాజకీయ, సామాజిక రంగాల్లో ఆదర్శ వంటమైన జీవితం గడిపిన అయన నేడు దేశానికే ఆదర్శంగా నిలిచార న్నారు.అయన స్ఫూర్తితో మనమందరం, ప్రతిఒక్కరు పాటు పడుదమన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ ప్రజాశక్తి రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారాయుడు, బిజెపి సీనియర్ నాయకులు శివ, రాంరెడ్డి, ఆంజనేయులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో పేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**హిందూపురం ఫిబ్రవరి 11 (మనంన్యూస్) :** ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సహకారంతో ముక్కడిపేట 7వ వార్డులో అవసర మైన కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ₹1,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని 7వ వార్డు కౌన్సిలర్ నాసిరాభాను మరియు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిం చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గారి సహకారంతో చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అవసర సమయంలో ప్రజలకు భరోసా కల్పించడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. లబ్ధిదారునికి చెక్కును అందజేసి, ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందని, అత్యవసర సమయంలో అందిన ఈ సహకారం తమకు ఎంతో ఉపయుక్తమైందని కుటుంబ సభ్యులు తెలిపారు.సహాయం పొందిన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకి హృద యపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అత్యవసర సమయంలో అండగా నిలిచినందుకు ఆయనకు ప్రత్యేకంగాధన్యవాదాలుతెలిపారు. కార్యక్ర మంలో స్థానిక కౌన్సిలర్ నాసిరాభాను, కింగ్ సి షఫీ, ఆసిఫ్, మహబూబ్ బాషా, అబూబకర్పాల్గొన్నారు.

## బిపిఎస్, ఎల్ఆర్ఎస్ పనులు వేగవంతం చేయాలి

జాయింట్ కలెక్టర్, అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్




**అనంతపురం, ఫిబ్రవరి 11 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురము హిం దూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో బిపిఎస్, ఎల్ఆర్ఎస్ పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్,అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. నగరంలోని అహుడ కార్యాలయంలో బుధవారం అనంతపురము – హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా)పై అహుడ కార్యదర్శి జి.రామకృష్ణారెడ్డితో కలిసి జాయింట్ కలెక్టర్ అహుడా వైస్ చైర్మన్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, అహుడా వైస్ చైర్మన్ విష్ణు చరణ్ మాట్లాడుతూ అనధికార లేఅవుట్లు, ప్లాట్ల నియంత్రణ పథకం కింద అనధికార లేఅవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొనుటకు అవకాశం కల్పించామన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. బిల్డింగ్ పినరైజేషన్ స్కీం ప్రక్రియ పనులలో మరింత వేగం పెంచాలన్నారు. ఎంఐజి లేఅవుట్ లో పనులు వేగంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కందుకూరు, కునుతూరు పనులు త్వరితగతిన చేయాలని, అనుమతి లేని లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. అథరైజ్డ్ లేఅవుట్లలో మూడేళ్ల తరువాత తక్కువ పురోగతి ఉన్న వాటిపై చర్యలు చేపట్టాలన్నారు. లైసెన్స్ టెక్నికల్ పర్సన్ పనితీరుపై మానిటర్ చేసేందుకు సమావేశం నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో అహుడ పి. ఓ. ఇషాక్,ఇంజినీర్ దుష్యంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, జెపీఓ హరీష్ చౌదరి,డీఈ రేవంత్, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

## వేధిస్తున్న ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్‌కు వెల్ఫేర్ అసిస్టెంట్ ఫిర్యాదు



**అనంతపురం ఫిబ్రవరి 11 మనంన్యూస్ :** తనను అనవసరంగా వేధింపులకు గురి చేస్తున్న ఎంపీడీవో అలివేలమ్మపై చర్యలు తీసుకోవాలని వెల్ఫేర్ అసిస్టెంట్ రామాంజనేయులు బుధవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పుటూరు మండలం దుడ్డిపల్లి స్వర్ణ గ్రామంలో సంక్షేమం మరియు విద్యా సహా యకులు గావిధులు నిర్వర్తిస్తున్నాను. పుట్లూరు మండలం ఎంపీడీవో నన్ను కులం పేరులో మానసికంగా వేధిస్తున్నారన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో ఆఫీసులో పనిచేస్తున్న టైపిస్టుతో నాకులం వివరణములు కనుక్కొని నన్ను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే నేను పని చేస్తున్న మడ్డిపల్లి స్వర్ణ గ్రామ పరిధిలో స్థానిక నాయకులతో వారికి ఇష్టం లేక పోయినప్పటికీ, బలవంతంగా నాకు వ్యతిరేకంగా అర్జీ టైప్ చేయించి వారితో సంతకాలు చేయించి సింగనమల ఎమ్మెల్యేకు ఇవ్వడం జరిగిందన్నారు. నాపై చర్యలు తీసుకోవాలని సోషల్ వెల్ఫేర్ డిడికి అర్జీ పంపడం జరిగిందన్నారు. అప్పుడు అర్జీ చూసిన నేను అర్జీ ఇచ్చిన నాయకులను అడగగా... వారు మాకు నీ మీద ఎలాంటి ఆరోపణలు లేవని, కేవలం ఎంపీడీవో బలవంతం చేస్తేనే మేము సంతకాలు చేసినాము అని నాకు తెలియజేసినారన్నారు. ఈ విషయంపై నీపై ఏమైనా చర్యలు ఉంటే నీ మీద మాకు ఎటువంటి ఆరోపణలు లేవని అర్జీ రాసి ఇచ్చారన్నారు. ఇలా నేను విధుల్లో చేరినప్పటినుండి ఎంపీడీవో నన్ను మానసికంగా కులం పేరుతో చిత్రహింసలకు గురి చేస్తున్నారన్నారు. దీనివలన నా ఆరోగ్యం కూడా క్షీణించిందని, అందువలన మాకు ఏమైనా జరిగితే అందుకు కారణం ఎంపీడీవో అని తెలిపారు. కావున ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేసే నివేదిక అందజేయాలని జెడ్పీ సీఈఓ కు ఆదేశాలు జారీ చేశారు.

## నిర్మించారు...కానీ ప్రారంభించరు



**బొమ్మనహాల్ ఫిబ్రవరి 11 మనం న్యూస్ :** ప్రభుత్వ భవనాలు నిర్మించినా.. వినియోగంలోకి రాకపోవడంతో ప్రజలకు సక్రమంగా సేవలు అందడం లేదు. అటు అద్దె భవనాల్లో, శిథిలా భవనాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సచివాలయ పరిధిలో రైతు భరోసా కేంద్రం,గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్ లకు చర్యలు చేపట్టింది. కొన్ని సచివాలయ పరిధిలో ప్రభుత్వ భవనాలనిర్మాణాలుపూర్తయిన..పలుచోట్ల ప్రారం భోత్సవానికి నోచుకోలేదు. ఇక పూర్తి వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కందేపల్లి గ్రామంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం ప్రారంభానికి నోచుకోలేదు.ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం లో నిర్మించిన ఈ రైతు భరోసా కేంద్రం నేటికీ అనగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి ఆ గ్రామంలో ఆర్ఎస్కె భవనం ప్రారంభం కావుకపోవడంతో ఇప్పటికే దాదాపు శిథిలావస్థకు చేరుకొంటుంది, ఆ భవనానికి బయటి భాగంలో ఉపయోగించిన పాలిష్ బండలు పగిలాయి. ఓవైపు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో ఈ భవనాన్ని అప్పగించడం లేదని సమాచారం. మరోవైపు అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు వీటిని ప్రారంభిం చడంలో జాప్యం చేస్తున్నారు. దీంతో భవనానికి వేసిన రంగులు పేర్లు వెలిసిపోతున్నాయి. ఇంతటి నిర్లక్ష్యానికి అధికారులుఎందుకుఇంతనిర్లక్ష్యాన్ని అవలంబి స్తున్నారు.ఇకఇప్పటికైనాఅధికారులు స్పందించక పోతేఆభవనంపూర్తిస్థాయిలో శిథిలవస్థకు చేరుకుం టుంది, ప్రజాధనం మంట కలిసిపో తుంది. కావున సంబంధిత అధికారులు ఇప్ప టికైనా స్పందించి రైతు సేవ కేంద్రాన్ని ప్రారంభించాలని ఆ గ్రామస్తులు కోరుచున్నారు.

# ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం



**పుట్టపర్తి పిబ్రవరి 11 మనం న్యూస్:** జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లాలో అమలవుతున్న ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకం పై వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా రైతులకు అందాల్సిన అన్ని సేవలు మరియు సబ్సిడీ పథకాలు సకాలంలో చేరేలా ప్రతి శాఖ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఇంకా రెండు నెలల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సూక్ష్మ పోషకాలు ముందుగానే అందుబాటులో ఉంచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే భాగంగా, పి ఎం డి ఎస్ విధానంలో తొలకరి వర్షాలకు ముందుగానే విత్తనాలు సిద్ధం చేయాలని తెలిపారు. ప్రతి రైతు సూక్ష్మ పోషకాలను వినియోగించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, నాణ్యమైన మరియు అధిక దిగుబడులు సాధించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రైతులు ఆచరిస్తున్న మంచి యాజమాన్య పద్ధతులను చిన్నచిన్న వీడియోల రూపంలో ఇతర రైతులకు చేరవేసి, వాటిని విస్తృతంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులు నాణ్యమైన ఉత్పత్తులు పండించడం మాత్రమే కాకుండా, విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి ఎఫ్ పి ఓ ల ద్వారా మార్కెటింగ్ చేపట్టాలని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, గ్రాఫ్టింగ్ వంటి నైపుణ్య విధానాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ప్రతి శాఖ తమ విభాగాల్లో అమలవుతున్న ఉత్తమ యాజమాన్య పద్ధతులను జిల్లాలోని రైతులందరికీ తెలియజేసి, వాటిని ఆచరణలోకి తీసుకురావడానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, ఉద్యాన అధికారి చంద్రశేఖర్, ఏపి ఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణకుమార్, పట్టు పరిశ్రమ అధికారి శోభారాణి, పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్, సహకార శాఖ అధికారి కృష్ణా నాయక్, నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ, నీటిపారుదల శాఖ అధికారి గంగాధర్, జిల్లా మార్క్ ఫీడ్ మేనేజర్ గీతమ్మ, ఇతర అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఐదో తరగతి దరఖాస్తులను దరఖాస్తు చేసుకోవాలి



**కుందుర్పి, ఫిబ్రవరి, 11 మనం న్యూస్ :** జిల్లాలోని మహాత్మ జ్యోతిబా బీసీ గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరమునకు ఐదవ తరగతికి, జూనియర్ ఇంటర్, ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి దరఖాస్తు కోరడమైనదని కుందుర్పి ఎం జె ఆర్ పి, కన్వీనర్ ,అశ్రత్ వలి కోరారు. బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. జూనియర్ ఇంటర్మీడియట్ ఐదవ తరగతి బ్యాక్ లాగ్ 6, 7 ,8, వ,తరగతి అడ్మిషన్లను ఉమ్మడి అనంతపురం జిల్లాలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హత కలిగిన విద్యార్థులు ఆన్లైన్లో ఈనెల 4 నుంచి మార్చి 4 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఐదవ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 12న ఉదయం 6 నుండి 8వ తరగతిలలో మిగిలిపోయిన సీట్లకు, ఏప్రిల్ 19న మధ్యాహ్నం జూనియర్ ఇంటర్ విద్యార్థులకు ప్రవేశ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పూర్తి వివరాల కోసం హెచ్ టి టి పి ఎస్/ఎంఐ పి ఏ పి హెచ్ సి డబ్ల్యూ ఆర్ ఈ ఎల్ ఎస్.. ఏపీసి ఎఫ్ సి ఎస్.. ఇన్ వైట్ సెట్ చూసుకోవచ్చని స్థానిక కుందుర్పి మండల గురుకుల పాఠశాల, కన్వీనర్, జి ,అశ్రత్ వలి తెలిపారు. మరిన్ని వివరాలు కోసం కన్వీనర్ 81 25 84 01 47 చరవాణి నంబర్ ను విద్యార్థులును సంప్రదించాలని కోరారు.

# రైతు సమస్యలు పరిష్కారంలో.. రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం తగదు..

-సాగులో ఒక రైతు, ఆన్లైన్లో మరో రైతు.
-లంచం ఇచ్చిన అడంగల్ ఇవ్వని వైనం.
-బసాపురంలో పట్టాలిచ్చారు, హద్దులు చూపడం మరిచారు.
-సమస్య పరిష్కారం కోసం తిరిగి తిరిగి రైతులు తనువు చలించారు.
-రె,సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామం.
-ప్రజా సంఘం నాయకుడు, డాబా, రమేష్.

**కుందుర్పి, ఫిబ్రవరి,11, మనం న్యూస్ :** మండల రైతు సమస్యలు అడంగల్, పట్టాదార పాస్ బుక్కులు, చుక్కల భూములు విముక్తి కల్పించడం, పట్టాలు ఇచ్చిన పొలం హద్దులు చూపకపోవడం , లాంటి సమస్య పరిష్కారంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘం నాయకుడు, డాబా,రమేష్ అన్నారు. బుధవారం రైతుల వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిటి, స్వామి అధికారికి ప్రజా సంఘం నాయకుడు, నాయకులు దాబా, రమేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు విలేకరులతో మాట్లాడారు. ఈ మండలంలో రైతు సమస్యల పరిష్కారానికి నోచుకోక వారి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. రైతు సమస్యల పరిష్కారం కావాలని కోరుతూ రెవెన్యూ కార్యాలయం చుట్టూ మూడు నుంచి ఐదు ఏళ్ళు దాటిన తిరిగిన న్యాయం జరగా లేదని, చివరికి ఆ రైతులే తనువు చలించారన్నారు. తద్వారా కుందుర్పి, కరిగానపల్లి, బసాపురం గ్రామ రైతులు మరణించారని ఇందుకు ఉదాహరణగా డిటి.అధికారులకు వివరించారు. మందలపల్లి గ్రామ రైతు అనుమప్ప బార్య హనుమక్క పాత అడంగల్ కావాలని తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు.ఈక్రమంలోనే రెండు నెలల గడిచిన నేటికీ ఇవ్వలేదన్నారు. తద్వారా చైత్ర స్థాయి అధికారికి 500 రూపాయలు లంచం ఇచ్చిన పాత అడంగల్ కాపీలను 60 రోజులు గడిచిన ఇవ్వకపోవడం బాధాకరమన్నారు . 2012లో బసాపురం గ్రామ రెవెన్యూ లో 30 మంది రైతులకు ఒకటిన్నర ఎకరా పొలం విస్తీర్ణం చొప్పున పట్టాల పంపిణీ చేశారని వివరించారు, అప్పటినుంచి నేటిదాకా 12 ఏళ్లు పైచిలుకుగా దాటిన హద్దులు చూపించక పోవడం హాశాస్పదంగా ఉందన్నారు. ఈ సమస్యల పరిష్కరించాలని స్థానిక కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం, దళితుల ముట్టడి చేసిన ఆ సమస్య ఎక్కడేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. అంతేకాకుండా మండలంలో రెవెన్యూ లీలలు అనేకం చోటుచేసుకున్నాయని అన్నారు. ఎస్సీ ఎస్టీ భూములకు పైన చాలా ఇస్తున్న అగ్రకులాల వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీల రైతులకు పొలాల్లో రాస్తా లేవని, వీరికి వెంటనే రాస్తా సౌకర్యం కల్పించాలన్నారు. జంబు గుంపల గ్రామంలో సర్వే నంబర్ 314 8వ లీటర్లు 4- 70 సెంట్లు పొలం ఎస్సీలదే కలదని, అయితే ఈ పొలాన్ని వేరే వారు ఆక్రమణకు గురైంది అన్నారు. ఈ విషయంలో ఆ రైతు కార్యాలయం చుట్టు చెప్పులు అరిగేలా ప్రదక్షిణలు చేసిన చివరికి న్యాయం జరిగలేదన్నారు. రైతు సమస్యల పరిష్కరించాలని, ఎస్సీ ఎస్టీ భూములకు రక్షణ కల్పించాలని తాసిల్దార్ని కోరారు. జిల్లాలో మండలాలలో పాత్రికేయుల ఇంటిని వేసే స్థలాలు ఇచ్చిన ఇక్కడ ఎందుకు ఇవ్వలేదని సూటిగా అధికారులను ప్రశ్నించారు. రైతు సమస్యల పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు నీమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విరివిగా జన సమీకరణ చేసి ఉద్యమాలును ఉధృతం చేస్తామని హెచ్చరించారు. డిప్యూటీ తాసిల్దార్, ఆర్, తిప్పేస్వామి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘం నాయకులు నారాయణ రామచంద్ర, నాగభూషణ, అనుమప్ప రేఖ తదితరులు పాల్గొన్నారు.





## నెరవేరిన దశాబ్దాల కల ఓరవాయి గ్రామానికి పైపులైన్ పనులు ప్రారంభం

**నల్లచెరువు ఫిబ్రవరి 11 మనం న్యూస్ :** మండల పరిధిలోని ఓరవాయి గ్రామ ప్రజల దశాబ్దాల నీటి సమస్యకు పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ప్రభుత్వ బోరు వద్దకు వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యతో గ్రామస్తులు అనునిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని సమస్యను స్థానిక నాయకులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు మండల నిధుల నుంచి సుమారు రూ.6 లక్షలను పైపులైన్ నిర్మాణ పనుల కోసం మంజూరు చేశారు. బుధవారం ఓరువాయి గ్రామంలో స్థానిక నాయకులు, అధికారులు సమక్షంలో పైపులైన్ పనులను ప్రారంభించారు. దశాబ్దాలుగా పరిష్కారం కాకపోయిన తమ నీటి సమస్యను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఎంపీపీ రమణారెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ మండల అధ్యక్షుడు కదిరి సారి దేవేంద్ర గౌడ్, నాగిరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మధుశ్రీ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తరగతి గది పైకప్పు పెచ్చులూడి విద్యార్థులకు గాయాలు

**నల్లచెరువు ఫిబ్రవరి 11 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రమాదం చోటుచేసుకుంది.పరీక్షలు జరుగుతున్న సమయంలో తరగతి గది పైకప్పు అకస్మాత్తుగా పెచ్చులూడి కూలిపోవడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో 8వ తరగతి విద్యార్థి రోహిత్‌కు తీవ్ర గాయాలు కాగా, మనీష్ అనే మరో విద్యార్థికి స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడిన రోహిత్‌ను పాఠశాల విద్యాశాఖ అధికారి తిరుపాల్ నాయక్,ఉపాధ్యాయులు హుటాహుటిన 108 అంబులెన్స్ ద్వారా కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.వైద్యులు విద్యార్థికి ప్రాథమిక చికిత్స అందించి ప్రమాదం ఏమి లేదని వెల్లడించడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.కాగా శిథిలావస్థకు చేరుకున్న గదుల విషయాన్ని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయిస్తామని మండల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

## రెసిడెన్షియల్ తరహాలో మెరుగైన ఫలితాలకు శిక్షణ

**కుందుర్పి, ఫిబ్రవరి, 11, మనం న్యూస్:** 10వ తరగతిలో డి, గ్రేడ్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యే అవకాశం ఉన్న వాళ్లుకు విద్యార్థి పిల్లలకు రెసిడెన్షియల్ పద్ధతిలో మెరుగైన ఫలితాలు సాధించుటకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాగా 78 మంది బాలురు స్థానిక బి. సి రెసిడెన్సియల్ హాస్టల్లో, 12 మంది బాలికలు కస్తూరి బాయి గాంధీ బాలికల విద్యాలయంలో మండల విద్యా శాఖ అధికారులు ఆధ్వర్యంలో చేర్పించడం జరిగిందని వివరించారు.ఈ కార్యక్రమంలోనే మండల విద్యా శాఖ అధికారులు డి. లక్ష్మీదేవి, తిప్పేస్వామి ,ప్రధానోపాధ్యాయులు, గోపీచంద్, బిసి. తిమ్మప్ప, శ్రీనివాసులు,నాగరాజు, రామచంద్ర రెడ్డి,కేజీబీవీ ప్రిన్సిపాల్, నిర్మల ఉపాధ్యాయులు,కె.నాగరాజు,జె. జయరాములు, ఎం. ఐ. ఎస్ కో ఆర్డినేటర్ దాదావలి,సి. ఆర్. పి లు మహేష్, మోహన్ బాబు, నాగభూషణ పాల్గొన్నారు.

## చెట్లు నరికి తరలిస్తున్నా మాకెందుకులే అన్నట్టు అధికారులు?

**- వేప,సుబాబులు,చింత, ప్రాణ వాయువులనందించే వృక్షాలను కళ్ళ ముందే నరికి కోట్లు దండుకుంటున్న వైనం?**

**- అధికారులు మాత్రం మాకెందుకు మా ముడుపులు మా కోస్తున్నాయి అన్నట్టు వ్యవహరణ?**



**పామిడి ఫిబ్రవరి 11 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలో ప్రాణ వాయువులనందించే వృక్షాలను నరికి మొద్దులను పట్టపగలే అక్రమంగా అధికారుల ముందరే తరలీస్తున్నా కనీసం అపాలన్నది మరిచి వాటిని బొగ్గులుగా మార్చి ఇతర రాష్ట్రాలకు దళారుల చేతుల్లోకి వెళ్ళి కోట్లు దండుకుంటున్నారు,ఐన మన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ముడుపులు మత్తులో తేలుతున్నారని వినికిడి ,ప్రజలు ప్రజా సంఘాలు ఇంత చెబుతున్నా అధికారులకు మాత్రం మావి మాకొస్తే చాలంటున్నట్టు వ్యవహరిస్తున్నారు ,ఇప్పటికేయినా ప్రజలకు ఇలాంటి పొగ విష వాయువులనుండి నుండి విముక్తి ప్రసాదించి వృక్షాలను కాపాడితే మానవ మనుగడ ఇంకా ఎన్నోవేల సంవత్సరాలు కొనసాగచ్చని వారి నానుడి.

